# శ్రీ వేంకటేశ్వర స్తోత్రమ్

## - భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



# శ్రీ వేంకటేశ్వర స్తోత్రమ్ - భావార్థముతో -

01. కమలాకుచచూచుక కుంకుమతో
నియతారుణితాతుల నీలతనో।
కమలాయతలోచన లోకపతే
విజయీ భవ వేంకటశైలపతే॥

ఓ వేంకటాచలపతీ! శ్రీదేవి చనుమొనల కుంకుమ పూతవలన ఎఱ్ఱనైన నీలశరీరము గలవాడవు. తామర పూరేకులవలె నిడుపైన కన్నులు గలవాడవు. జగన్నాయకా! స్వామీ! నీకు జయము జయము.

02. సచతుర్ముఖ షణ్ముఖ పంచముఖ
ప్రముఖాఖిల దైవత మౌళిమణే।
శరణాగత వత్సల సారనిధే
పరిపాలయ మాం వృషశైలపతే॥

బ్రహ్మ, శివుడు, కుమారస్వామి మొదలగు సమస్త దేవతలకు తల మానికము వంటివాడవు. శరణుజొచ్చినవారిని ప్రీతితో బ్రోచువాడవు. సారనిధివి. ఓ వేంకటాచలపతీ! నన్ను రక్షింపుము.

03. అతివేలతయా తవ దుర్విషహై
రనువేలకృతై రపదాధశతైః।
భరితం త్వరితం వృషశైలపతే
పరయా కృపయా పరిపాహి హరే॥

ఓ శ్రీహరీ! హద్దుమీరి సైపరాని అపరాధములు పెక్కింటిని పలుమారు గావించితిని. ఓ వేంకటాచలపతీ! మిక్కిలి దయతో ఈ దుష్టుని త్వరగా కాపాడుము.

04. అధివేంకటశైల ముదారమతే
ర్జనతాభిమతాధికదానరతాత్।
పరదేవతయా గదితా న్నిగమైః
కమలాదయితా న్న పరం కలయే॥

ఓ స్వామీ! జనులు కోరినదానికన్న ఎక్కువ వరములిచ్చు ఉదారమతివి. నిన్ను వేదములు పరమదైవముగా కొనియాడుచున్నవి. వేంకటాచలపతియగు ఓ లక్ష్మీపతీ! నీకంటె ఇతరమును ఎఱుగను.

05. కలవేణురవావశ గోపవధూ
శతకోటివృతాత్స్మరకోటిసమాత్।
ప్రతివల్లవికాభిమతాత్సుఖదాత్
వసుదేవసుతాన్న పరం కలయే॥

ఓ గోపాలస్వామీ! మనోహరమగు నీ వేణుగానముచే పరవశులై గోపికలు వేనవేలు నిన్ను చుట్టిముట్టియుందురు. కోటి మన్మథ లావణ్యము గల్గి గోపికల కొక్కొక్కరికిని ప్రియముగ మెలిగి సుఖము నొసంగు చుందువు. ఓ వాసుదేవా! నీకంటే అన్యము నేనెఱుంగను.

06. అభిరామగుణాకర దాశరధే
జగదేకధనుర్ధర ధీరమతే।
రఘునాయక రామ రమేశ విభో
వరదో భవ దేవ దయాజలధే॥

ఓ వేంకటేశ్వరా! కళ్యాణగుణములకు తావైన ఓ దాశరథీ! నీవు జగదేక దనుర్ధారివి. రఘునాయకా! రామా! లక్ష్మీపతీ! దయాసముద్రా! ఓ స్వామీ! దేవదేవా! వరముల నొసగి మమ్ము కాపాడుము.

07. అవనీతనయాకమనీయకరం
రజనీకరచారుముఖాంబురుహమ్।
రజనీచరరాజతమోమిహిరం
మహనీయమహం రఘురామమయే॥

భూదేవికూతురగు సీతాదేవికి మిక్కిలి నచ్చిన అందగాడవు. చంద్రునివలె అందమగు ముఖముగలవాడవు. రావణాసురుడను దట్టమగు చీకటికి సూర్యునివంటి వాడవు. ఓ రఘురామా! మహానుభావుడవు. నిన్నే శరణువేడుచున్నాను.

08. సుముఖం సుహృదం సులభం సుఖదం
స్వనుజం చ సుకాయ మమోఘశరమ్।
అపహాయ రఘూద్వహ మన్యమహం
న కథంచన కంచన జాతు భజే॥

ఓ శ్రీరామా! నీ ముఖము, శరీరము, దివ్యసుందరములు. నీ మనస్సు మిక్కిలి మృదువైనది. ఎల్ల జనులకు సులభముగా ఆశ్రయింప దగినవాడవై సుఖము నొసగుదువు. మంచి తోబుట్టువులుగల వాడవు. మొక్కవోని అమ్ములు గలవాడవు. ఓ రఘుపతీ! నిన్ను విడిచి వేరొకరిని ఎప్పుడూ సేవింపను.

09. వినా వేంకటేశం న నాథో న నాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి।


Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్


హరే వేంకటేశ ప్రశీద ప్రశీద
ప్రియం వేంకటేశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ॥

వేంకటేశ్వరుడుకాక నాకు వేరు దిక్కు ఎవ్వరునులేరు. ఎల్లవేళల వేంకటేశ్వరునే స్మరింతును. శ్రీ హరీ! వేంకటేశ్వరా! ప్రసన్నుడవగుము. ప్రీతి నిమ్ము.

10. అహం దూరతస్తే పదాంభోజయుగ్మ
ప్రణామేచ్ఛయాగత్య సేవాం కరోమి।
సకృత్సేవయా నిత్య సేవాఫలం త్వం
ప్రయచ్ఛ ప్రయచ్ఛ ప్రభో వేంకటేశ॥

ఓ వేంకటేశ్వరప్రభూ! నీ పాదకమలసేవకై భక్తితో ఎంతో దూరము నుండి వచ్చి కొలుచుచున్నాను. ఓ స్వామీ! ఒకమారు చేయు నీ సేవ చేతనే నిన్ను నిత్యము కొలుచు సేవాఫలము నాకు దయచేసి యిమ్ము.

11. అజ్ఞానినా మయా దోషా, నశేషాన్విహితాన్ హరే।
క్షమస్వ త్వం క్షమస్వ త్వం, శేషశైల శిఖామణే॥

ఓ శేషశైలశిఖామణీ! మూఢుడనై అనేకములగు నేరములు గావించితిని. ఓ శ్రీహరీ! వాని నన్నిటిని క్షమింపుము. స్వామీ! క్షమింపుము.

॥ ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

– – ఇతి శ్రీ వేంకటేశ్వర స్తోత్రమ్ సంపూర్ణమ్ – –


Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్




(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియచేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)


Kiron Type Institute